నేటి నుంచి 'ప్రజా పాలన'

- జనవరి 6 వరకు దరఖాస్తుల స్వీకరణ
- ప్రతి వంద మందికి ఒక కౌంటర్
- ప్రత్యేక బృందాల ఏర్పాటు
- భూపాలపల్లిలో ప్రారంభించనున్న ఎమ్మెల్యే

సమావేశంలో మాట్లాడుతున్న అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు

జయశంకర్ భూపాలపల్లి, డిసెంబర్ 27 (నమస్తే తెలంగాణ) : భూపాలపల్లి జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపల్ వార్డుల్లో ప్రభుత్వం 28 నుంచి జనవరి 6 వరకు ప్రజా పాలన గ్రామ, వార్డు సభలు నిర్వహించనున్నది. ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో భాగంగా చేయూత, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, మహాలక్ష్మి, యువ వికాసం తదితర ఆరు గ్యారెంటీలను అమలు చేసేందుకు గ్రామ స్థాయిలో ప్రజా పాలన సదస్సులను ఏర్పాటు చేస్తున్నది. నేటి (గురువారం) నుంచి ప్రజా పాలన సదస్సులు ప్రారంభం కానున్నాయి. గ్రామ పంచాయతీల వారీగా ప్రత్యేక బృందాలను నియమించి దరఖాస్తు పత్రాలను అందజేసింది.

ప్రారంభించనున్న ఎమ్మెల్యే

భూపాలపల్లి నియోజకవర్గంలో ప్రజాపాలన సదస్సులను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు గురువారం ప్రారంభించనున్నారు. ఉదయం 8 గంటలకు పట్టణంలోని 16వ వార్డులో, 9 గంటలకు గణపురం మండలంలోని పరశురాంపల్లిలో, 9:30 గంటలకు ధర్మారావుపేటలో, 10.30 గంటలకు భూపాలపల్లి మండలంలోని కొత్తపల్లి (ఎస్ఎం) గ్రామంలో ఎమ్మెల్యే సదస్సులను ప్రారంభించనున్నారు.

పట్టణంలోని 10 వార్డుల్లో ..

భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలో 30 వార్డులు ఉండగా నేడు 10 వార్డుల్లో కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. 22, 21, 15, 20, 6, 2, 29, 5, 4, 19 వార్డుల్లో ప్రజా పాలన కార్యక్రమం ప్రారంభం కానుండగా 100 మందికి ఒక టేబుల్ చొప్పున ఏర్పాటు చేసి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నారు. 22వ వార్డులో లక్ష్మీనగర్, హనుమాన్ నగర్(పాత గ్రామ పంచాయతీ), 21 వ వార్డు శాంతినగర్, హనుమాన్ నగర్ (హెల్త్ సెంటర్), 15 వ వార్డు మిలీనియం క్వార్టర్లుచ టీ 2 క్వార్టర్లు, బ్యారెక్స్, కాకతీయకాలని, ఇందిరానగర్, జంగేడు, శ్యామగడ్డ (ఫకీర్‌గడ్డ పాఠశాల), 20 వ వార్డు శాంతినగర్ (శాంతినగర్ ప్రాథమిక పాఠశాల), 6 వ వార్డు కృష్ణకాలని, ప్లాట్లు (కృష్ణకాలని ప్రాథమిక పాఠశాల), 2వ వార్డు ఆకుదారివాడ, ఫకీర్‌గడ్డ (ఫకీర్‌గడ్డ ప్రాథమిక పాఠశాల), 29 వ వార్డు న్యూ సుభాశ్‌కాలనీ, ప్లాట్స్ (సఖీ సెంటర్), 5వ వార్డు యాదవ కాలనీ, ఫ్లాట్స్ (కృష్ణకాలని ప్రాథమిక పాఠశాల), 4వ వార్డు రాజీవ్‌నగర్, కారల్‌మార్క్స్‌కాలని, సింగరేణి బ్యారెక్స్ (కారల్‌మార్క్స్‌కాలని ప్రాథమిక పాఠశాల), 19వ వార్డు రెడ్డికాలనీ, ఎల్‌బీ నగర్, బానోత్‌వాడ (తేజస్విని గాంధీ కళాశాల)లో ప్రత్యేక కౌంటర్స్ ద్వారా దరఖాస్తులు స్వీకరిస్తారు.

సదస్సులను విజయవంతం చేయాలి

ప్రజాపాలన సదస్సులను జిల్లాలో విజయవంతం చేయాలని అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు కోరారు. బుధవారం జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో అంగన్‌వాడీలు, ఆర్పీలు, ఆశలు, ఏఎన్ఎంలు, మున్సిపల్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ప్రజాపాలన సదస్సుల విధి విధానాలను వివరించారు. సదస్సుల విజయవంతానికి సిబ్బంది సహకరించాలని కోరారు. సమావేశంలో ఆర్డీవో రమాదేవి, డీపీవో ఆశాలత, మున్సిపల్ కమిషనర్ అనిల్ కుమార్, మెప్మా డీఎంసీ రాజేశ్వరి పాల్గొన్నారు.

సమీక్షలో మాట్లాడుతున్న ములుగు అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) శ్రీజ

పకడ్బందీగా గ్రామసభలు నిర్వహించాలి

- ప్రతిరోజూ రెండు షిఫ్టుల్లో 'ప్రజా పాలన'
- అధికారుల సమావేశంలో అదనపు కలెక్టర్ శ్రీజ

ములుగుటౌన్/ ములుగు రూరల్/ ఏటూరునాగారం, డిసెంబర్ 27 : జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయతీలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజాపాలన గ్రామసభలను కట్టుదిట్టంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ పీ శ్రీజ అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ డీ వేణుగోపాల్, ఆర్డీవో కే సత్యపాల్‌రెడ్డితో కలిసి ప్రజాపాలన గ్రామసభల నిర్వహణకు తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు పాలన చేరువ చేయడానికి ప్రభుత్వం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. ప్రతి మండల పరిధిలో ప్రత్యేక అధికారి, తహసీల్దార్, ఎంపీడీవో, ఎంపీవో ఆధ్వర్యంలో నాలుగు బృందాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రతి బృందం ఉదయం 8 నుంచి 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 6 గంటల వరకు రెండు షిఫ్టుల్లో గ్రామసభలు నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తాయని చెప్పారు. ప్రతి 100 కుటుంబాలకు ఒక కౌంటర్ ఏర్పాటు చేయాలని, ప్రజల నుంచి వచ్చే దరఖాస్తులు స్వీకరించాలని, ఆధార్, రేషన్ కార్డు జత చేసేలా చూడాలని అన్నారు. అలాగే ఎంపీపీలు, జడ్పీటీసీలు, అధికారులతో అదనపు డీ వేణుగోపాల్ సన్నాహక సమావేశం నిర్వహించారు. ప్రజాప్రతినిధుల సహాయంతో ప్రజా పాలన కార్యక్రమాన్ని విజయవంతం చేయనున్నట్లు చెప్పారు. అలాగే జిల్లా వ్యాప్తంగా ఒక్కో మండలానికి నలుగురి చొప్పున మొత్తం 36 మంది ప్రత్యేక అధికారులను నియమించినట్లు తెలిపారు. సమావేశాల్లో డీపీవో వెంకయ్య, ఎంపీపీలు శ్రీదేవి, శ్రీనివాస్‌రెడ్డి, జడ్పీటీసీ కరంచంద్ గాంధీ, మండల ప్రత్యేకాధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీవోలు పాల్గొన్నారు. అలాగే ఏటూరునాగారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ అంతటి విజయ, జడ్పీ కో ఆప్షన్ సభ్యురాలు వలియాబీ అధ్వర్యంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీ సీఈవో ప్రసూనారాణి హాజరై మాట్లాడారు. ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేసి గురువారం నుంచి జనవరి 6 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు ఆమె తెలిపారు. సమావేశంలో పలువురు గ్రామస్థాయి అధికారులు పాల్గొన్నారు.

పాగమంచులో జాగ్రత్తగా వెళ్లండి

అతివేగాన్ని తగ్గించండి

ఇండికేటర్లను వినియోగించండి

వాహనదారులకు ములుగు, భూపాలపల్లి ఎస్పీల సూచన

ములుగు రూరల్/భూపాలపల్లి రూరల్, డిసెంబర్ 27 : వాహనదారులు పొగమంచులో జాగ్రత్తగా డ్రైవింగ్ చేయాలని ములుగు, భూపాలపల్లి ఎస్పీలు గౌష్ ఆలం, కిరణ్ ఖరే బుధవారం వేర్వేరు ప్రకటనల్లో సూచించారు. పొగమంచు కారణంగా ప్రమాదాలు పెరుగుతున్నాయని, మంచు ఎక్కువగా ఉంటే లో బీమ్ లైట్ వేసుకోవాలని, రోడ్డు కనపడే పరిధి 100 మీటర్ల కంటే తక్కువగా ఉంటే కారు ఫాగ్ ల్యాంప్‌ను తప్పని సరిగా ఉపయోగించాలన్నారు. పొగమంచులో నెమ్మదిగా ప్రయాణిస్తూ ఇండికేటర్స్, ఫాగ్ లైట్స్, హజర్డ్ లైట్స్ ఉపయోగించాలన్నారు. అతి వేగాన్ని తగ్గించాలని, ఓవర్‌టేక్ చేయొద్దని, వాహనాల మధ్య కనీస దూరం పాటించాలన్నారు. రహదారిపై మాత్రమే దృష్టి పెట్టాలని, యూటర్న్‌లు, మూలమలుపుల వద్ద ఇండికేటర్స్ వేయాలని వాహనదారులకు వారు విజ్ఞప్తి చేశారు.

క్రీడలను ప్రారంభిస్తున్న భూపాలపల్లి జడ్పీ వైర్ పర్సన్ శ్రీహర్షిణి

క్రీడలతో మానసికోల్లాసం

- జడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణి
- ఎస్టీ గురుకులాల రాష్ట్రస్థాయి పోటీలు ప్రారంభం

కాటారం, డిసెంబర్ 27 : క్రీడలు మానసిక, శారీరకోల్లాసానికి దోహదపడతాయని జడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణి అన్నారు. మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ బాలుర గురుకులం మైదానంలో రాష్ట్రస్థాయి ఎస్టీ గురుకులాల క్రీడా పోటీలను బుధవారం ఆమె ప్రారంభించి మాట్లాడారు. గెలుపోటములు సహజమని, క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించాలని, పోటీల్లో పాల్గొనడమే ప్రాధాన్యతగా భావించాలని అన్నారు. గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ బుచ్చయ్య మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా నాలుగు జోన్ల నుంచి 36 గురుకులాలకు చెందిన 1200 మంది విద్యార్థులు పోటీల్లో పాల్గొంటున్నారన్నారు. క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించామన్నారు. ఈ సందర్భంగా ఎస్టీ బాలికల గురుకుల విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహూతులను అలరించాయి. కార్యక్రమంలో స్పోర్ట్స్ అధికారి రవికుమార్, డీఎస్పీ రాంమోహన్‌రెడ్డి, సీఐ రంజిత్‌రావు, ఎస్సై అభినవ్, పీఏసీఎస్ చైర్మన్ చల్లా నారాయణరెడ్డి, ఆర్సీవోలు నీలం ముత్తయ్య, సంపత్‌కుమార్, వెంకన్న, ప్రిన్సిపాల్ శైలజారాణి, నాయిని శ్రీనివాస్, వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామసభలపై అవగాహన సదస్సులు

- హాజరైన గ్రామస్థాయి ప్రత్యేకాధికారులు

రేగొండ : సదస్సులో మాట్లాడుతున్న స్పెషల్ ఆఫీసర్ సామేల్

మహదేవపూర్/ రేగొండ/ మహాముత్తారం/ టేకుమట్ల/ పలిమెల/ కాటారం/ చిట్యాల/ డిసెంబర్ 27: రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మహాలక్ష్మి, రైతు భరోసా, చేయూత, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు లాంటి పథకాలకు అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తు చేసుకునేందుకు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని అన్ని మండలాల్లో అధికారులు బుధవారం ప్రత్యేక అధికారులకు అవగాహన కల్పించారు. ఆయా మండలాల్లోని మండల పరిషత్ కార్యాలయాల్లో ఇన్‌చార్జిలు స్థానిక అధికారులతో సమీక్షలు నిర్వహించి లబ్ధిదారుల ఎంపికకు అనుసరించాల్సిన విధివిధానాలపై దిశానిర్దేశం చేశారు. మహదేవపూర్ మండల ప్రత్యేక అధికారి, డీఎల్‌పీవో సుధీర్‌కుమార్ మండల పరిషత్ కార్యాలయంలో అధికారులు, జీపీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. మండలకేంద్రంతో పాటు గ్రామాల్లో జీపీ కార్యాలయంలో ప్రజా పాలనపై గ్రామసభలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఎంపీపీ బన్సోడ రాణీ బాయి, జడ్పీటీసీ గుడాల అరుణ, ఎంపీడీవో రవీంద్రనాథ్, తహసీల్దార్ లక్ష్మీ రాజయ్య, ఎంపీవో ప్రసాద్, పంచాయతీ రాజ్ డీఈఈ సాయిలు, ఎంపీటీసీ ఆకుతోట సుధాకర్, డీటీ కృష్ణ, పీఏసీఎస్ చైర్మన్ చల్లా తిరుపతిరెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు. గణపురం మండలంలో నిర్వహించిన సమీక్షకు స్పెషల్ ఆఫీసర్ పురుషోత్తం, తహసీల్దార్ సతీశ్‌కుమార్,ఎంపీడీవో అరుంధతి, ఎస్సై సాంబమూర్తి పాల్గొన్నారు. రేగొండ సమావేశానికి మండల ప్రత్యేకాధికారి సామేల్, ఎంపీడీవో సురేందర్‌గౌడ్, తహసీల్దార్ సత్యనారాయణస్వామి హాజరయ్యారు. మహాముత్తారంలో నిర్వహించిన సమీక్షలో మండల ప్రత్యేకాధికారి వెంకటేశ్వర రావు, ఎంపీడీవో పెద్ది అంజేయులు, తహసీల్దార్ శ్రీనివాస్‌రావు, మండల పంచాయతీ అధికారి శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు. టేకుమట్లలో నిర్వహించిన సమీక్షలో స్పెషలాఫీసర్ శైలజ అధికారులకు సూచనలు చేశారు. ఎంపీడీవో అనిత, తహసీల్దార్ మంజుల, ఎంపీవో సురేశ్, పీఆర్ఏఈ రాజయ్య పాల్గొన్నారు. పలిమెల మండల సమీక్షకు ప్రత్యేకాధికారి విజయభాస్కర్, ఎంపీపీ కుర్సం బుచ్చక్క, తహసీల్దార్ హేమ, ఎంపీడీవో ప్రకాశ్‌రెడ్డి, సీడీపీవో రాధికారెడ్డి హాజరయ్యారు. కాటారంలో జరిగిన సమావేశంలో ఆర్డీవో కన్నం నారాయణ, డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి, ప్రత్యేకాధికారి సంజీవరావు, సీఐ రంజిత్‌రావు, ఎంపీడీవో శంకర్‌నాయక్, తహసీల్దార్ నాగరాజు, ఎంపీవో ఉపేంద్రయ్య, ఎస్సై అభినవ్ పాల్గొన్నారు. చిట్యాల మండలంలో నిర్వహించిన సమీక్షలో ప్రత్యేకాధికారి, జడ్పీ సీఈవో విజయలక్ష్మి అధికారులకు సూచనలు చేశారు. సమావేశంలో ఎంపీడీవో రామయ్య, ఎంపీవో రామకృష్ణ, గ్రామాల ప్రత్యేకాధికారులు పాల్గొన్నారు.

మొగుళ్లపల్లిలో..

మొగుళ్లపల్లి : మండలంలోని మొగుళ్లపల్లి, గణేశ్‌పల్లి, కాసులపాడు, ఇప్పలపల్లి, బంగ్లపల్లి, గుడిపహాడ్ గ్రామాల్లో శుక్రవారం నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు ఎంపీడీవో కృష్ణవేణి తెలిపారు. మొగుళ్లపల్లిలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పాల్గొంటారన్నారు. మండల వ్యాప్తంగా 74 కౌంటర్లను ఏర్పాటు చేస్తున్నట్లు ఆమె వివరించారు.

మల్హర్‌లో..

మల్హర్ : మండలంలోని 15 గ్రామ పంచాయతీలకు అధికారులను నియమించినట్లు స్పెషల్ ఆఫీసర్ అవినాష్ తెలిపారు. నేడు ఉదయం 8గంటలకు మల్లంపల్లి, దుబ్బపేట, ఇప్పలపల్లి, మధ్యాహ్నం 2గంటల నుంచి కోండంపేట, చిన్నతూండ్ల, అడ్వాలపల్లి, గురువారం ఉదయం 8గంటల నుంచి తాడిచర్ల, నాచారం, ఎడ్లపల్లి, మధ్యాహ్నం 2గంటల నుంచి అన్‌సాన్‌పల్లి, కొయ్యూర్, శుక్రవారం ఉదయం 8గంటల నుంచి 6 గంటల వరకు వల్లెకుంట, పెద్దతూండ్ల, శనివారం ఉదయం 8గంటల నుంచి 6 గంటల వరకు మల్లారం, రుద్రారం గ్రామంలో మండల స్థాయి అధికారులతో గ్రామ సభలు నిర్వహించనున్నట్లు చెప్పారు. మండలంలో మొత్తం 9,262 తెల్ల రేషన్‌కార్డులున్నాయని, 15 జీపీల్లో 49 దరఖాస్తు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎంపీడీవో నర్సింహమూర్తి, తహసీల్దార్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సాంకేతిక సమస్యతో నిలిచిన దేవాదుల మోటర్లు

కన్నాయిగూడెం, డిసెంబర్ 27 : మండలంలోని దేవాదుల ఎత్తిపోతల ప్రాజెక్టులోని ఫేస్-3 లో సాంకేతిక సమస్య ఏర్పడటంతో బుధవారం మోటర్లు నిలిచిపోయాయి. దీంతో ఫేస్-2 లోని ఒక మోటర్ ద్వారా పంపింగ్ కొనసాగిస్తున్నట్లు ఇరిగేషన్ అధికారులు తెలిపారు. ఇప్పటివరకు 4.467 టీఎంసీల నీటిని పంపింగ్ చేసినట్లు చెప్పారు.

బ్యూటిపుల్ టెంపుల్ రామప్ప

వెంకటాపూర్, డిసెంబర్ 27 : రామప్ప బ్యూటిపుల్ టెంపుల్ అని ఈజిప్టు దేశానికి చెందిన డాక్టర్‌లు నాడా హైదెర్, లోంబ్నా రీడా, డీనా రాహెడ్ అన్నారు. మండలంలోని రామప్ప ఆలయాన్ని బుధవారం ఇండియా టూరిజం గైడ్ అర్వవెల్లి శ్రీనివాస్‌తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకులు హరీశ్‌శర్మ, ఉమాశంకర్ స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ విశిష్టతను గైడ్ ద్వారా తెలుసుకున్నారు. 800 ఏళ్ల క్రితమే తమ దేశస్తులు కాకతీయ సామ్రాజ్యాన్ని సందర్శించిన విషయం తెలుసుకొని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. అనంతరం సరస్సును సందర్శించి బోటింగ్ చేశారు.

గర్భిణులకు మెరుగైన సేవలందించాలి

ములుగురూరల్, డిసెంబర్ 27 : గర్భిణులకు వైద్యులు, వైద్య సిబ్బంది మెరుగైన సేవలందించాలని ములుగు ప్రభుత్వ దవాఖాన సూపరింటెండెంట్ జగదీశ్వర్ అన్నారు. బుధవారం ఏటూరునాగారం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపరింటెండెంట్ డాక్టర్ గౌతమ్‌తో కలిసి ఏరాపటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దవాఖానకు వచ్చే గర్భిణులకు వేగంగా రిజిస్ట్రేషన్ చేసి అవసరమైన సేవలందించడంతో పాటు ఎంసీహెచ్ పోర్టల్‌లో పొందుపర్చాలన్నారు. సమావేశంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ విపిన్, వైద్యులు సురేశ్‌కుమార్, వైద్య సిబ్బంది, డాటా ఎంట్రీ ఆపరేటర్లు పాల్గొన్నారు.

అతిథి అధ్యాపక పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

ఏటూరునాగారం, డిసెంబర్ 27 : ఏటూరునాగారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న కామర్స్ అతిథి అధ్యాపక పోస్టుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ జీ చిన్న బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పీజీలో జనరల్, ఓబీసీ వారికి 55 శాతం, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు 50 శాతం మార్కులు ఉండాలన్నారు. పీహెచ్‌డీ, నెట్, స్లెట్ అభ్యర్థులకు ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఇంటర్వ్యూ, డెమో క్లాస్ తేదీలను ఫోన్ ద్వారా తెలియజేస్తామని పేర్కొన్నారు. అభ్యర్థులు తమ దరఖాస్తులను జనవరి 2లోగా స్వయంగా కళాశాలలో సమర్పించాలని, పూర్తి వివరాలకు 9866560840 నెంబర్లో సంప్రదించాలని ప్రిన్సిపాల్ తెలిపారు.

ఆధార్ కేంద్రం ఏర్పాటు చేయాలి

మంగపేట, డిసెంబర్ 27 : మండలంలోని రాజుపేటలో ఆధార్ నమోదు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి నిమ్మగడ్డ ప్రవీణ్ కోరారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాజుపేట ప్రాంతంలో ఆధార్ కేంద్రం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. ఆధార్ అప్‌డేట్ కోసం 15 నుంచి 25 కిలోమీటర్ల దూరంలోని మంగపేట, కమలాపురం వెళ్లడానికి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాజుపేట పరిసర గ్రామాల సౌలభ్యం కోసం వెంటనే ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు

ములుగురూరల్, డిసెంబర్27 : మండలంలోని మల్లంపల్లి గ్రామ శివారులో జాతీయ రహదారిపై బుధవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. వివరాలిలా ఉన్నాయి. ఏటూరునాగారం మండలానికి చెందిన అనిల్, రొయ్యూరు గ్రామానికి చెందిన కరీమ్‌పాషాతో కలిసి ద్విచక్ర వాహనంపై హనుమకొండ నుంచి వస్తున్నాడు. మల్లంపల్లి శివారుకు రాగానే బైక్ అదుపు తప్పి జాతీయ రహదారిపై డివైడర్‌ను ప్రమాదశాత్తు ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో యువకులకు తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న ములుగు ఎస్సై-2 రామకృష్ణ సంఘటన స్థలానికి చేరుకొని అనిల్ పరిస్థితి విషమంగా ఉండటంతో పోలీస్ వాహనంలో హనుమకొండకు తీసుకెళ్తుడగా ఎదురుగా అంబులెన్స్ రాగానే ఎస్సై అందులో ఎక్కించి ఎంజీఎంకు పంపించారు. కరీమ్‌పాషాను ములుగు ప్రభుత్వ దవాఖానకు తరలించగా పరిస్థితి విషమంగా ఉండడంతో ప్రథమ చికిత్స అనంతరం హనుమకొండకు తరలించారు.

వ్యాధుల నిర్ధారణకు స్క్రీనింగ్ పరీక్షలు

మహదేవపూర్,డిసెంబర్ 27: మండలంలోని అంబట్‌పల్లి పీహెచ్‌సీ డాక్టర్ విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో బుధవారం ప్రజలకు దీర్ఘకాలిక వ్యాధుల నిర్ధారణ స్క్రీనింగ్ పరీక్షలు చేశారు.వ్యాధిగ్రస్తులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. వ్యాధి తీవ్రతను బట్టి పీహెచ్‌సీకి రెఫర్ చేసినట్లు డాక్టర్ తెలిపారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ మాషూక్ అలీ, అసిస్టెంట్ సత్యనారాయణ, ఏఎన్ఎంలు శ్రీలత, శైలజ, కనకదుర్గ పాల్గొన్నారు.

నల్ల కాల్వ వద్ద తెగిన కట్టను పరిశీలిస్తున్న ఇరిగేషన్ అధికారులు

120 రోజుల పంటనే సాగుచేయాలి

- ఇరిగేషన్ డీఈ రవీందర్
- రామప్ప కాల్వల పరిశీలన

వెంకటాపూర్, డిసెంబర్ 27 : యాసంగి సాగులో భాగంగా రామప్ప సరస్సు కింద రైతులు 120 రోజుల పంటలను మాత్రమే సాగుచేయాలని నీటిపారుదల శాఖ డీఈ రవీందర్ సూచించారు. బుధవారం సరస్సు పరిధిలో గతవాన కాలంలో తెగిన కాల్వ కట్టలను అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా డీఈ మాట్లాడుతూ యాసంగి పంటకు నీరందించే ముందు మరమ్మతులు చేపట్టేందుకు కాల్వలను పరిశీలించామన్నారు. యాసంగి పంటకు జనవరి 10 నుంచి మే 10 వరకు నీటి సరఫరా చేస్తామని, అందువల్ల రైతులు ఆలోపు చేతికొచ్చే పంటలను సాగుచేసుకోవాలన్నారు. యాసంగి పంట కోసం రామప్ప సరస్సులోకి దేవాదుల నుంచి 2 టీఎంసీల నీటిని తీసుకొచ్చి, ఇక్కడి నుంచి పాకాల, గణపురం చెరువుల్లోకి తరలిస్తామన్నారు. రామప్ప శిఖంలో పంటలు సాగుచేయొద్దని రైతులకు డీఈ సూచించారు. కార్యక్రమంలో ఏఈలు నారాయణస్వామి, రాకేశ్, వర్క్ ఇన్‌స్పెక్టర్ దేవేందర్, లక్ష్మర్ రాము, రైతులు పాల్గొన్నారు.

కక్షిదారులు రాజీమార్గాన్ని ఎంచుకోవాలి

- లోక్ అదాలత్‌ను వినియోగించుకోవాలి
- ములుగు ప్రధాన న్యాయమూర్తి లలితాశివజ్యోతి

మాట్లాడుతున్న ప్రధాన న్యాయమూర్తి లలితాశివజ్యోతి, పక్కన సీనియర్ సివిల్ జడ్జి మాధవి

ములుగురూరల్, డిసెంబర్ 27 : వివిధ కేసుల్లో కోర్టు చుట్టూ తిరిగే కక్షిదారులు రాజీ మార్గాన్ని ఎంచుకొని ప్రశాంత జీవితాన్ని గడపాలని ములుగు జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి పీవీపీ లలితాశివజ్యోతి అన్నారు. బుధవారం కోర్టులో సీనియర్ సివిల్ జడ్జి టీ మాధవితో కలిసి ఆమె విలేకరులతో మాట్లాడారు. జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు ఈ నెల 30న జాతీయ లోక్ అదాలత్‌ను కోర్టులో నిర్వహించనున్నట్లు తెలిపారు. రాజీపడే కేసులన్నింటినీ ఇరుపక్షాల అంగీకారంతో పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నామని, కక్షిదారులు వినియోగించుకోవాలన్నారు. 478 పెండింగ్ కేసులు ఉండగా కక్షిదారులందరికీ నోటీసులు జారీ చేశామన్నారు. కేసుల్లో రాజీపడి కేసులను పరిష్కరించుకోవచ్చన్నారు.

నేడు మేడారం హుండీల లెక్కింపు

తాడ్వాయి, డిసెంబర్ 27 : మేడారం హుండీలను నేడు(గురువారం) లెక్కించనున్నట్లు మేడారం జాతర కార్యనిర్వహణాధికారి రాజేంద్రం తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. సెప్టెంబర్‌లో సమ్మక్క, సారలమ్మ, గోవిందరాజు, పగిడిద్దరాజు గద్దెలపై 22హుండీలను ఏర్పాటు చేయగా కానుకలతో నిండడంతో గద్దెల ఆవరణలోని షెడ్డులో లెక్కింపు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. నేడు అమ్మవార్ల పూజారులు, రెవెన్యూ, పోలీస్ అధికారుల సమక్షంలో హుండీ ఆదాయాన్ని లెక్కించనున్నట్లు తెలిపారు. జాతర సమీపిస్తున్నందున గద్దెలపై మరిన్ని హుండీలను ఏర్పాటు చేయనున్నారు.


27బీపీఎల్02ఎ,బి: జిల్లా కేంద్రంలోని హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీ వద్ద గుమిగూడిక ప్రజలు

ఈ కేవైసీ కోసం కుస్తీ..

జయశంకర్ భూపాలపల్లి. డిసెంబర్ 27 (నమస్తే తెలంగాణ) : ఈ కేవైసీ చేసుకుంటేనే రాష్ట్ర ప్రభుత్వం రూ.500కు గ్యాస్ ఇస్తుందనే ప్రచారంతో ఏజెన్సీల వద్ద ప్రజలు బారులుతీరుతున్నారు. ఈ నెల 31 వరకే సమయం ఉందని భూపాలపల్లి మండలంలోని పలు గ్రామాల ప్రజలు బుధవారం జిల్లా కేంద్రంలోని హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీ వద్దకు భారీగా తరలివచ్చారు. ఆఫీస్ లో పలికి చొచ్చుకుపోయే ప్రయత్నంచేశారు. ఇది రూ.500 గ్యాస్‌కు సంబంధించిన ఈ కేవైసీ కాదని, సంస్థ నిర్వహించేదని మేనేజర్ అనిల్ చెప్పినా ఎవరూ వెళ్లలేదు. దీంతో ఆయన పోలీసులకు సమాచారం అందించగా, వారు వచ్చి నచ్చజెప్పే ప్రయత్నం చేసినా వినకపోయే సరికి ఆఫీసును మూసి వేయించారు.

అయ్యప్ప స్వామి రథోత్సవం

గోవిందరావుపేట, డిసెంబర్ 27 : మండల కేంద్రంలో శ్రీ అయ్యప్ప స్వామి ఆలయ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ గాంధీ ఆధ్వర్యంలో రథోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని పురవీధుల్లో అయ్యప్ప స్వాములు, భక్తులు పాటలు పాడుతూ రథాన్ని లాగారు. సాయంత్రం ఆలయంలో పడిపూజను ఘనంగా నిర్వహించారు. రాత్రి 8 గంటలకు మండలి పూజా కార్యక్రమాన్ని దాత జనగాని కుమార్ (లైన్‌మెన్) నిర్వహించగా స్వాములు పాల్గొన్నారు.

రథాన్ని లాగుతున్న స్వాములు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★I, SABIHA SULTANA, W/o. MOHAMMED DASTAGIR, R/o. H.No. 9-2-186/1, Girmajipet, Warangal, Warangal Urban, T.S.-506002, India have Changed my name to SABIYA SULTANA and solemnly declare.
NTW-00

CHANGE OF NAME

I, NALLATHEEGALA MANASWINI W/o. NALLATHEEGALA RAGHUNATH (New Name), Previously called CHAPARTHI KAVITHA D/o. CHAPARTHI KANAKAIAH (Old Name